


# ప్రముఖాంధ్ర

## ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జూన్ 2014

సంపుటి : 20 **233** సంచిక : 6




## భరతజాతి మూలాలను స్పృశించే కేంద్రప్రభుత్వం వచ్చింది!

## మాతృభాష తెలుగుభాష మహోన్నత స్థితికి కృషి చేసే బాధ్యత రాష్ట్రం తీసుకోవాలి!

తెలుగుజాతి ఘనకీర్తిని చెప్పుకోవడమే తక్క మాతృభాష వ్యాప్తికిగానీ రాష్ట్రభాషగా అభివృద్ధి చేయడానికి గానీ, అహరహకృషి చేసిన నేతలు రాలేదని చెప్పడం బాధాకరమే! మఱ్ఱిచెట్టులా వూడలుతో తెలుగువారు విస్తరించడం వలన భాషకు ఒరిగిందేఁవీ ఉండదు. మల్లె మొక్కలా పూవులు పూచి, భాషా సౌరు, సౌరభాలు గుభాళించాలి. జలజలపారు కృష్ణ గోదావరి జలాలు పొలాలకు పారకుండా, సాగరంలో కలిసి యెలా వృధాయవుతున్నాయో, రాష్ట్ర ప్రభుత్వాలు అలా వచ్చి తెలుగుభాషను తెలుగు రాష్ట్రంలో లేకుండా చేసాయ్.


భాషారాష్ట్రావిర్భావమై ఆరుదశాబ్దాలు కావస్తున్నప్పటికినీ, నిర్బంధంగా తెలుగునధ్యయనం చేయాలనెడు నిర్ణయం జరుగలేదు. తమిళులు తమిళ భాషను క్లాసికల్ భాషగా చేసుకొనేవరకూ, తెలుగువారు తెలుగును క్లాసికల్ భాషగా గుర్తింపు తెచ్చుకొనే ప్రయత్నమే చేయలేదు. చేసిన తరువాత కూడా రాష్ట్రం మాతృభాషాబోధన నిర్బంధ బోధనగా ఉండాలనే నిబద్ధత నింతవరకూ కల్పించలేదు. పొరుగురాష్ట్రంవారు నిర్బంధ తమిళబోధన చేస్తున్నారని వాదులాడుతున్నాం. మనమేం చేస్తున్నాం?

తిక్కన మహాకవి, తాను కవి తిక్కన, ఖడ్గతిక్కన యైనందున **"తాను ప్రకృతి, ప్రకృతి తనయందు నిల్చు, నిల్చినను తాను వికృతి చెందకుండు"**- అన్నదానిలో నిగూఢత విజ్ఞులైన ఎల్లరకూ బోధవ్యమయ్యే వుంటుంది. మనది తెలుగుజాతి, మనది ఘనమైన జాతి. తరగని జాబిల్లి, తగ్గని పున్నమివెన్నెల, తేనెకన్ననూ తియ్యనైన భాష, పద్యమూ మనది గద్యమూ మనది, చిత్రమూ మనది, శిల్పమూ మనది పరికిణీ మనది! ఓణీ మనది, చీరమనది! రవిక మనది! అవధానం మనది! ఆవకాయ మనది! చివరకి ప్రభుత్వమూ మనదే! అని డంబాలు చెప్పుకుంటాం. **కానీ మన తెలుగు భాష మనది కానిదిగా ఉన్నదని అనుకోం!**

తెలుగుభాషను గురించీ, తెలుగువారిని గురించీ, తెలుగేతరులు మాట్లాడినంత సత్తా - సరకూ మనదగ్గరలేదు. మనం ఆలోచించవలసినదీ ఆచరణలోకి తీసుకురావలసినది మాతృభాష తెలుగు. తెలుగునేలను సస్యశ్యామలంగా రూపొందించవలసిన అవసరం, తెలుగు సంస్కృతీపరిరక్షణ, విద్య, వైద్య, విజ్ఞానరంగాభ్యున్నతి ప్రధానమైనవి. ఆ తరువాతనే ప్రాధాన్య మివ్వవలసివి -హైటెక్కులూ లోటెక్కులూ! సింగపూరుస్థాయి అంతస్థుల కంతస్థుల భవనాలు అవసరం అభివృద్ధియనిపించుకోదు. భాషా సౌధాభ్యున్నతీ, సంస్కృతీ పునరుద్ధరణ కావాలి. సస్యశ్యామల కోమలమైన ధరణిపై దృష్టిపెట్టాలని విడివడుతున్న రెండు రాష్ట్ర ప్రభుత్వాలనూ కోరుతున్నాం; ప్రజా నేతలకు విన్నపం చేస్తున్నాం!

వింటారా రాష్ట్రం బాగుపడుతుంది. లేనిచో, ప్రజలు భ్రష్టుపడతారు.

'జయ! నామ 2014-15 సంవత్సరమా! జనులనపజయం పొందనీయకమ్మా!



బుధజన విధేయుడు

**- గోటేటి శ్రీరామారావు**

**భారతీయ సంస్కృతీ పునరుద్ధరణకు నడుముగట్టిన 'మోడీ' ప్రభుత్వానికి జేజేలు!**

**తెలుగు రాష్ట్రాలు రెండయినా తెలుగువారొక్కటే!**

**తెలుగుదేశాన్ని భాషా సంస్కృతీపరిరక్షణ ధ్యేయంగా ఏర్పడుతున్న తెలుగుదేశ ప్రభుత్వానికి జేజేలు!**

**తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధిపరంగా గొనిపోనున్న తె.రా.సా ప్రభుత్వానికి జేజేలు!**

**కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత పాతకక్షలకు సమాధి కట్టాలి!**

**కక్షకార్పణ్యాలతో ప్రభుత్వం తన సమయాన్నీ, కాలాన్నీ వృథా చేయరాదు. అయినదానికీ, కానిదానికీ ప్రతిపక్షాలు దూసుకుని పోరాదు.**


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor
at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**

# విదేశ ప్రముఖాంధ్రులో పద్మశ్రీ బిరుదమందుకున్న యశస్వి

# ఎస్వీ రామారావు



చిత్రకారునిగా ప్రపంచవ్యాప్త గుర్తింపు సాధించిన అసాధారణ వ్యక్తి ఎస్.వి. రామారావు. గుడివాడలో సాధారణ మధ్యతరగతి కుటుంబలో జన్మించిన ఆయన తన చిత్రకళ ద్వారా తెలుగువాడి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తి చేశారు. తెలుగు నదీమతల్లులను ప్రతిఫలింపచేసి ప్రశంసలు పొందారు. కళాశోధనల్లో, బోధనల్లో విశేష కృషి చేశారు. ఆయన పొందని పురస్కారాలు లేవు. అందుకోని సత్కారాలు లేవు.

ఆయన్ను రెండు పర్యాయములు షికాగో నగరంలో కలుసుకున్నాను. రామారావులనేసరికి ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు జ్ఞాపకం వస్తారు. సుబ్బారావులనేసరికి అంకాల సుబ్బారావు గుర్తుకు వస్తారు. అందమైన చారిత్రక, పౌరాణిక చిత్రాలకు ముఖపత్ర చిత్రాలకు వడ్డాది పాపయ్య గుర్తుకు వస్తారు. సినిమా కళాదర్శకులైన ఎస్వీఎస్ రామారావునూ, వాలినీ, టి.వి.యస్. శర్మ గారినీ మరచిపోయాం.

కానీ అమెరికాలో భారతీయ చిత్రకారునిగా ఎస్.వీ. రామారావుగారు యశస్వీ చిత్రకారునిగా పేరుపొందారు. వివేకానందుడు హిందూ ధర్మబోధకునిగా చికాగో నగరంలో భారతీయ ప్రాచుర్యం తెచ్చిన కారణంగా యేమో, అనేకమంది భారతీయులు, ముఖ్యంగా ఆంధ్రులు, అనేక రంగాల్లో తమ ఉనికిని చాటుకున్నారు. యస్వీ.రామారావుగారు తనదైన చిత్రలేఖనంతో ప్రముఖాంధ్ర చిత్రకారుల స్థానాన్ని పొందడం, విదేశాంధ్రుల్లో 'పద్మశ్రీ' బిరుదమందుకోవడంతో ఓ ప్రత్యేక గౌరవాన్ని పొందినా, ఓ సామాన్య వ్యక్తిగానే వ్యవహరిస్తారే తక్క భేషజాలు చూపరు.

ప్రముఖాంధ్ర పట్ల అభిమానం చూపే మంచి మనిషి.

**1936** సం॥ము జూన్ 12న కృష్ణాజిల్లాలోని గుడివాడలో శిరందాసు గంగయ్య లక్ష్మమ్మ దంపతుల అనుంగు బిడ్డగా జన్మించారు. ఆయనే ఆ కుటుంబానికి జ్యేష్ఠ సంతానం. వారిదొక మధ్యతరగతి కుటుంబం. తండ్రి వడ్రంగిపనిలో నిపుణుడు. సాంప్రదాయబద్ధమైన జీవనాన్ని ఆయన వద్దనే నేర్చు కున్నానంటారు. ఒక రకంగా చెప్పాలంటే హైస్కూలులో చదువుకునే రోజుల్లో 'ఇలస్ట్రేటెడ్ వీక్లీ' ఆంగ్లవారపత్రికల్లోని బొమ్మలు చూచి, తనదైన తరహాలో బొమ్మలు గీయడం ప్రారంభించారు. హైస్కూలులోని డ్రాయింగ్ మేస్టారు వేణుగోపాలరావుగారి వద్ద చిత్రాలు గీయడం నేర్చుకున్నా నన్న విషయం నేనో పత్రికలో చదివిన జ్ఞాపకం. వారాంతక సెలవులైన శని ఆదివారాలను వృథా కానీయకుండా డ్రాయింగ్ మాస్టారు ఇంటికి వెళ్ళి చిత్రలేఖనం అధ్యయనం చేస్తూ, రేఖాచిత్రాలను గీయడం నేర్చుకున్నారు. ఆ డ్రాయింగ్ మేష్టారు వేణుగోపాలరావుగారు రామారావుగారి చిత్రలేఖనా ఆసక్తిని చూచి మరింతగా ప్రోత్సహించడంతో రామారావుగారు మంచి చిత్ర కళాకారునిగా రూపొందడానికి బంగారుబాట వేసింది.

తండ్రిగారికి– రామారావు గారు పట్టభద్రుడు కావాలనే కోరిక ఉండేది. 1951 సం॥ములో గుడివాడలోనే బి.ఏ. పట్టా అందుకున్నా, చిత్రకారునిగా తన అభీష్టాన్ని సిద్ధింపచేసుకోవాలనెడి పట్టుదల రామారావుగారిలో యెక్కువగా ఉండేది. ఆ కోరిక ఫలించడానికా అన్నట్లు – ఆయన్ను మద్రాసులో చలనచిత్ర కళాదర్శకునిగా వున్న ఎస్. కృష్ణారావుగారి వద్దకు చేర్చింది. అలా అలా మిత్రులను పెంచుకుంటూ ప్రసిద్ధ కళాదర్శకుడు మాధవపెద్ది గోఖలేగారి వద్దకు చేరి చిత్ర కళాకారునిగా అనేక విషయాలను అధ్యయనం చేసారు. యెక్కడ యెవరి వద్దకు వెళ్ళినా 'కృషీ కృషీ'కే ప్రాధాన్యమిచ్చిన రామారావు వ్యక్తి పట్టుదలను చూచి గోఖలేగారు 'చూడు రామారావు నీవు సినిమారంగంలో ఉంటే– ఓ పరిధికి మించి వెళ్ళలేవు. నీ పట్టుదలను చూస్తే– ఎంతో భవిష్యత్తున్న వాడిలా తోస్తున్నావు. మద్రాసు ఫైన్ ఆర్టు కళాశాలలో చేరి నీ బంగారు భవిష్యత్తుకు రూపులు దిద్దుకో అన్న సమయ మేదో కానీ – ఆయన్ను అంతర్జాతీయ కళాకారునిగా మార్గదర్శనం చేసినది చికాగో నగరమే! ఆయన తన చిత్రాల ద్వారా తెలుగు కళాకారుని కీర్తిని, విశ్వవిఖ్యాతం చేయడానికి చికాగో నగరం బంగారు బాట వేసింది. భారతీయ చిత్రకళకొక విశిష్టస్థానాన్ని, అధిష్టింప చేసారు. మాధవపెద్ది గోఖలే వలె చిత్రకళ– సాహిత్యములను రెండు నేత్రాలుగా చేసుకున్నారు.

రామారావుగారి వ్యక్తిత్వంలోని విషయాలను పరిశీలించినపుడు– అడివి బాపిరాజుగారు నా కళ్ళకు స్ఫురిస్తారు. అతి నిరాడంబరతకు అంకాల సుబ్బారావు, తోట వేంకటేశ్వరరావుగారు స్ఫురణకు వస్తారు. ఆత్మీయత, ఎదుటివ్యక్తిని గౌరవించడంలో ప్రసిద్ధఛాయా చిత్రకారుడు నాగరాజారావుగారు గుర్తుకు వస్తారు. మూర్తీభవించిన యీ తెలుగుతేజంలో వారి చిన్ననాటి చిలిపి చేష్ఠలూ, రుచ్యములనూ ఆయన భాషలోనే ఈ పేజీచదరంలో భావం చెదరకుండా ఉదహరించాను చదవండి. ఈ ప్రేమమూర్తి నిండునూట యిరవై సంవత్సరాలు జీవించాలని ఆశీర్వదిస్తున్నాం. ●

## నా చిన్నప్పుడు

ఎస్.వి. రామారావు అమెరికాలో స్థిరపడిన తెలుగు కళాకారుడు. ఆయనది కృష్ణాజిల్లా గుడివాడ. "అప్పట్లో వీధిబడి దగ్గర తట్టల్లో పెట్టుకుని జీడీలు అమ్మేవి తినటం మాకు ఒక సరదా. ఇక బచ్చాఆట మా ప్రాంతంలో మాత్రమే ఆడేవాళ్ళు.

సిగరెట్ పెట్టెలు, అగ్గిపెట్టెలమీదున్న బొమ్మలు సేకరించి, వాటిని పేర్చి దూరం నుండి చిన్నరాయి విసిరికొట్టటం ఆ ఆట. ఆ ఆటంటే నాకెంతో ఇష్టం. ఆ అగ్గిపెట్టెలు, సిగరెట్‌పెట్టెలు మాకు విలువైన ఆట సామగ్రి.

కాబట్టి ఎవరికీ తెలియకుండా జాగ్రత్తగా దాచేవాళ్ళం. కాని నా రహస్య ఆటవస్తువులన్నీ అమ్మ కనిపెట్టి తీసేసి బుద్ధిగా చదువుకోమనేది. నన్ను గోడకుర్చీ శిక్షకు అమ్మే స్వయంగా సిఫార్సు చేసేది.

చిన్నప్పుడు చద్దన్నం, పెరుగు తింటే మంచిది అనేవాళ్ళు. మంచివి మనకెందుకు కిడతాయి. అందుకే అవి నాకు వద్దు అనేవాడిని. చిన్నప్పుడు గుడివాడ, బెజవాడ మధ్య చేసిన రైలు ప్రయాణాలు, మధ్యలో ఇందుపల్లి లేదా తరిగొప్పుల స్టేషన్లలో రైలు ఆగినప్పుడు మరచెంబులో నీళ్ళుపట్టుకోవడం అన్నీ నాకిప్పుడు ఎంతో గుర్తు.

నాకు మిఠాయి షాపుల్లో దొరికే మైసూర్‌పాక్‌లు, హల్వాలు తినాలని వుండేది. మా అమ్మ పూర్ణాలు, కజ్జికాయలు చేసేది. నాకు కోపం వచ్చేది. "ఆ వంటలన్నీ మీ ఆవిడతో చేయించుకుని తినమనేది అమ్మ" – అంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను వివరించారు ఎస్.వి. రామారావు.

# సూరేకారపుపాలు సూర్యకాంతములో ఎక్కువంటారు నిజజీవితంలో అంతటి సౌజన్య నటీమణి మరొకరు లేరు!



నీవు కాశీవెళ్ళేదేవిటి బోడివి. మూడు కానుల పోస్టుకార్డూ వెదుతూందంటారు. నటీమణుల్లో సూర్యకాంతంగారిది ప్రత్యేక స్థానం. ఏ యింట్లో గయ్యాళి ఉన్నా– నీవు సూర్యకాంతంవే అంటారు. ఆమె గయ్యాళి పాత్రలకన్న హాస్యపాత్రలనే ఎక్కువగా ధరించారు. రేలంగి– సూర్యకాంతం, ఎస్వీరంగారావు – సూర్యకాంతం జోడీలు జోడుగుర్రాల్లా హాస్యాన్ని, ధూర్తలక్షణాన్ని అశ్లీలత లేకుండా పోషించారు. వారలు పోషించిన పాత్రలు అపహాస్యం కాలేదు. వారి కోసమే కొన్ని చిత్రాలు నిర్మింపబడ్డాయి. వీరవిజయాన్ని చేబట్టాయ్.

'గుండమ్మ కథ'లో కథానాయకి ఎవరాయని ప్రశ్నించుకున్నప్పుడు సూర్య కాంతమనే చెప్పాలి. హేమాహేమి నటులైన ఎస్వీ రంగారావు, ఎన్టీ రామారావు, నాగేశ్వరరావు ప్రభృతులందరూ ఆమెచుట్టూ చుట్టివచ్చే పాత్రలే! ఆమె లేకపోతే ఆ చిత్రంలో సారం లేదు. 'సంసారం'లోని సుధారస సారంగానీ, దురుసురుసుతనం గానీ లేదు. ఇక్కడ ముళ్ళపూడి వేంకటరమణగారి రామణీయకపుమాట – నుద హరించకపోతే ఈ పురుషోక్త పరిచయ వ్యాసానికి అన్యాయం చేసిన వాణ్ణవుతాను.

**దురుసునోటి పలుకుబడికి పంతులమ్మ మీరు**
**బాక్సాఫీసు సూత్రానికి పలుపు తాడు మీరే!**
**మీరులేని బయస్కోపు ఉప్పులేని చారు**
**మీరు వచ్చి నిలుస్తేను సినీ వహ్వారే!**

–అన్నారు. ఆయన ఆ 'చారు'ను పప్పుచారుగానో, ఉలవచారనో అంటే వారెవ్వా ఫసందుగా ఉండేది.

నిజ జీవితంలో లక్షణమైన ముఖం. సంసారస్త్రీ సౌందర్యం. మాట యింకా సౌందర్యం. వంట యింకా రుచ్యం. మనసు స్వచ్ఛం సుకుమారం. అమాయకతనం.

ఒకసారి ఓ చిత్రంలో నాగయ్యగారిని చెడమడా తిట్టే సంభాషణలు చెప్పవలసి వచ్చింది. సహజ ఉగ్రధోరణిలోనే తిట్టింది. దర్శకుడు 'ఓకే! కట్' అన్న తరువాత నాగయ్యగారి దగ్గరకు వెళ్ళి ఏడ్చేసారామె. ఆయన కాళ్ళమీద పడి అపరాధం చేసానంటూ క్షమించకోరారు. "సినిమాదైలాగు కదమ్మా– నువ్వుగా నన్ను తిట్టావా? పాత్ర తిట్టింది" – అన్నా సూరేకాంతం విచారిస్తూనే ఉన్నారు. అంత సున్నితమైన మనస్సు గయ్యాళికుంటుందా? ఏడువందల పైచిలుకు చిత్రాల్లో నటించినా, ఏ పాత్రకు ఆ పాత్రలోనే నూరుశాతం న్యాయం చేసిన నటీమణి సూర్యకాంతం. అన్నపూర్ణా మధుసూదనరావు గారే చిత్రం నిర్మించినా అందు సూర్యకాంతం పాత్ర ఉండాల్సిందే!

కాకినాడ నుంచీ శుద్ధ ఆరువేల నియోగీ కుటుంబం నుంచీ సినీమారంగప్రవేశం చేసి, సూర్యకాంతం తనకొక ప్రత్యేకస్థానం ఏర్పరచుకుంది. తెలుగు రానివాళ్ళు కూడా సూరేకాంతం చిత్రం రోయ్ చూద్దా మంటూ ఎగపడేవారు. ఆయా ధరించిన పాత్రలకు విభిన్నమయింది ఆమె నిత్యజీవితం. నిండైన అప్యాయత. పండైన కోస్తాంధ్ర కులీనకుటుంబ స్త్రీ వాతావరణం ప్రతిబింబిస్తూం డేది. ఆమె నక్కడ సినిమా నటి యని ఊహామాత్రంగానైనా చెప్ప నేరమని– ఆమె యింటికి పలు మారులు వెళ్ళిన నేనే సాక్ష్యం! జ్యోతిష్యమన్నా, జ్యోతిష్కులన్నా ఆమెకెంతో విశ్వాసం.

సురభి కమలాబాయ్, శేషమాంబ, ఛాయాదేవి వంటివారందెరో 'గయ్యాళి' పాత్రలు ధరించారు. అయితే సూర్యకాంతంగారి పాత్రపోషణ చూస్తున్నపుడు ఇసుమంత హాస్యం, కూస్తంత లాస్యం మేళవింపబడి ఉండేవి. 'గుండమ్మ కథ' చిత్రానికొచ్చేసరికి పిసరంతదుడుకుతనమే ఉంది. నాకు చిత్రం పేరు జ్ఞాపకం లేదు కానీ, జగపతీవారి ఒక చిత్రంలో రాజ్‌బాబు– సూర్యకాంతం ఒకే ఒక సన్నివేశంలో చిత్రానికే హైలెట్ అనిపిస్తారు. సూర్యకాంతం నటించిన ఏడువందల చిత్రాల్లోని పాత్రల్లో ఏడువందల విభిన్నతల సహజత్వం కనిపిస్తూంది.

## గయ్యాళీయం అంటే సూర్యకాంతం

తెలుగు వనితల్లో సూర్యకాంతం అనేపేరు గలవారు చాలాకొద్దిమందే ఉంటారు. సూర్యకాంతం అనేసరికి 'గయ్యాళి' అనే ఓ బ్రాండ్ పడిపోతుందని భయం. ఆ భయం ఆమె ఉన్నప్పుడూ ఉంది. ఆమె అనన్తరమూ ఉంది. అంతగా ఆమె 'నటనాశైలి' తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయినా ఆమె అంతటి గయ్యాళి కాదు. అయితే గయ్యాళి పాత్రల్లో సూర్యకాంతం ముద్రే ప్రత్యేకం. ●







# విశ్వంలోనే చిత్రవిచిత్రంగా వేపచెక్కతో ముమ్మూర్తులుగా రూపొందింపబడిన జగన్నాథుడు!



**జూ**న్ **29**న పూరీ జగన్నాథుని రథోత్సవం!

**ఆషాఢమాసం శుద్ధ విదియ - ఆది వారం - పునర్వసూ - పుష్యమి సంగమ నక్షత్రం!**

**జగాలను ఏలే త్రి రథాలు!**

**వి**శ్వంలో జగన్నాథుడైన కృష్ణభగ వానుడు అనేక రూపాల్లో ఆర్చావతారంగా వెలిసి పూజలందుకుంటున్నాడు. అయితే పూరీక్షేత్రంలోని జగన్నాథుడు విశ్వంలోని వైష్ణవాలయాల్లో ఓ ప్రత్యేకత కలిగి ఉన్నాడు.

కుడివైపున అన్న బలభద్రుడు (బల రాముడు), ఎడమవైపున జగన్నాథుడు (శ్రీకృష్ణుడు) మధ్యలో వారి సోదరి సుభద్ర. ముమ్మూర్తులూ చారెడేసి కళ్ళతో దర్శనమిస్తారు. ఈ ఆలయ మూర్తులను జగన్నాథ రథయాత్రలో ఒకేసారి బయల్దేరు మూడు రథాల్లో దర్శించే అవకాశం భక్తజనులకు కలుగు తుంది. ఆషాఢ శుద్ధ విదియనాడు జరిగే ఈ రథయాత్రలో ఆలయంలో ఉన్న మూర్తులనే మూడు రథాల్లోనూ మూర్తులనుంచిన రథాలయాత్రను పూరీ క్షేత్రంలోనే నేత్రానందకరంగా దర్శించగలం. ఈ క్షేత్రానికి పురాణపరంగా నీలాచలక్షేత్రమనే పేరున్నది :

**నీలాచల నివాసాయ నిత్యాయ పరమాత్మనే**
**సుభద్రా బలభద్రభ్యామ్ జగన్నాథాయ మంగళమ్**

–జగన్నాథుడు బలభద్ర సుభద్రలతో మంగళకరంగా దర్శనమిస్తాడు. ఈ రథయాత్రను దర్శించడానికి ప్రపంచంలోని నలుమూలల నుంచీ లక్షలాది భక్తులు పూరీ క్షేత్రానికి విచ్చేస్తారు.

'రథమధ్యే వామనం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే– అలా ఆషాఢ శుక్ల విదియనాడు రథంలో ఉన్న జగన్నాథుణ్ణి దర్శిస్తే ముక్తియనీ, అట్టి పుణ్యశీలురకు పునర్జన్మ ఉండదనీ పురాణోక్తి. ఒరిస్సాలోని నీలసాగరతీరంలో ఉన్న యీ జగన్నాథ క్షేత్రప్రసిద్ధిని మత్స్య, స్కంధ, విష్ణు, వామన పురాణాల్లో ఉన్నట్లు– కొంతమంది పౌరాణికులు ప్రామాణికంగా చెప్పారు.

ఈ ఆలయంలోనూ, రథయాత్రలోనూ దర్శనమిచ్చే, బలభద్ర సుభద్ర జగన్నాథులకు చేతులూ కాళ్ళూ ఉండకపోవడానికీ ఓ చారిత్రక కథ ఉన్నది.

ఓ విశాలమైన అడవిలో నీలమాధవుడనే పేరుతో గిరిజనులచే కొలవబడు తూండేవాడనీ గిరిజనుల ఆరాధ్య దైవంగా గిరిజన రాజు విశ్వావసుడు పూజించే వాడన్న విషయాన్ని ఇంద్ర ప్రద్యుమ్నుడనే చక్రవర్తి గ్రహించాడు. ఈ విషయమేదో తెలుసుకొని వచ్చుటకై విద్యాపతియనే బ్రాహ్మణ యువకుణ్ణి చక్రవర్తి పంపించాడు. ఎంతకాలానికీ ఆ బ్రాహ్మణయువకుడు తిరిగిరాడు. సమస్యను ఛేధించలేడు. విశ్వావసుడి కుమార్తెను వివాహం చేసుకుంటాడు. అల్లుడై కూర్చున్న అతడు విగ్రహాన్ని చూపించమని విసిగించడంతో, కాదనలేని పరిస్థితి వచ్చి– కళ్ళకు గంతలుకట్టి తీసుకుని గుడివద్దకు తీసుకొని వెడతాడు. విద్యాపతి తక్కువవాడేమీ కాదు. తాను వెళ్ళినదారి పొడుగునా విత్తులు వేస్తూ వెడతాడు. అవి మొలకెత్తగానే గుడి చేరుకునే మార్గం తెలుస్తుంది. ఇంద్రద్యు ముడికావార్తను తెలియచేయగానే ఆయన వస్తాడు గానీ, ఆయన వచ్చేసరికి విగ్రహాలు అంతర్ధాన మవుతాయి. రాజుకు ఏం వీతోచక, తన పూర్వులు చేసిన విధంగా అశ్వమేధయాగం చేస్తాడు. నీలాచలమ్మీద నరసింహస్వామి ఆలయం నిర్మిస్తాడు. అచట ఆ రాజుకు రాత్రి కలలో కృష్ణ స్వరూపుడైన జగత్ప్రభువు, జగన్నాథుడు కనిపించి, రాజా! చాంకీనది సాగరంలో సంగమించే ప్రదేశానికి ఓ భారీ వేపకొయ్య వస్తుంది. ఆ కర్రతోనే నీవు నా ప్రతిరూపమైన విగ్రహాలను చేయించమనగా– అందుకు తగినట్టు మహాశిల్పి విశ్వకర్మ– ఓ శిల్పకళ నెఱింగిన వానిగా రావడం– తాను రహస్యంగా ఓ గదిలో ఆ కలపతో విగ్రహాలను రూపొందించి యిస్తాననీ– తాను తలుపులు తెరిచేవరకూ లోనికి రాకూడదనే నిబంధన పెడతాడు. గంటలు రోజులవుతున్నాయి. రోజులు రెండు వారాలయినా విగ్రహశిల్పి తలుపులు తీయకపోవడంతో రాజురాణీ తలుపులు తోసుకుని లోనికివెళ్ళగా విశ్వకర్మ కనిపించలేదు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర కాలుచేతులులేని అరకొర విగ్రహాలుగానే కనిపించాయి. తొందరపడ్డానని విచారించాడు. సృష్టికర్త బ్రహ్మదేవుణ్ణి ప్రార్థించగా అదే రీతిగా ఉన్న ఆ విగ్రహాలనే పూజించమని, ఆ ముమ్మూర్తులకు ప్రాణప్రతిష్ఠాపనం చేసి బ్రహ్మ అంతర్ధానం కావడంతో అభయహస్తమూ వరదహస్తమూ, నడుమూ, కాళ్ళులేకపోవడమే తక్క, నేత్రాలు చక్కగా, ముల్లోకాలను చల్లని చూపులతో చూచేవిగా ఆ పరంధాముడు సోదరుడు బలరామునితో, మధ్యన సోదరి సుభద్ర శుభవీక్షణునిగా ఉండడం పూరీజగన్నాథ విశేషం–యని ఓ పెద్దాయన వివ రించాడు. జగన్నాథుని గురించీ చెప్పుకోవాలంటే ఎన్నో ప్రత్యేక విషయాలున్నాయి. అన్నీ ఈ వ్యాసంలో ప్రస్తావించడానికి కేటాయించిన పుటలు చాలవు. ఆలయంలోని ముమ్మూర్తులనూ మూడు ప్రత్యేక రథాల్లో ఊరేగించడమో విశేషం. ఇక్కడ భక్తులే కుండల్లో అన్నం వండి జగన్నాథునికి నివేదించి, ప్రసాదంగా విక్రయించడం విశేషాల్లోకి విశేషం. ఇక్కడ వండిన అన్నానికి అంటూ సొంటూ పాటించరు. అందుకే సర్వం జగన్నాథం అని మడి లేని వంటకు పేరు వచ్చిందనుకుంటాను. ఏ ఆలయం ఊరేగింపుల్లోనూ ప్రత్యేక మైన ఉత్సవమూర్తులే ఊరేగుతాయి. దేం వునితో దేవేరిని ఊరేగిస్తారు. కానీ యిక్కడ జగన్నాథుని అన్న, సోదరిలను–ప్రత్యేక రథాల్లో ఊరేగించడం ప్రత్యేకత ల్లోని ప్రత్యేకత. జీవితంలో ఒక్కసారైనా జగన్నాథ దర్శనం చేసుకున్నవారికి పునర్జన్మ రాహిత్యం వుంటుంది. వివరంగా వ్రాసిన నాకూ ఉంటుందేమో!

**– గోటేటి**

## సీమాంధ్ర- తెలంగాణా రాష్ట్రాలు ప్రత్యేక రాష్ట్రాలుగా విడివడుతున్న సమయం! ఇద్దరు అతిరథ మహారథుల్ను

# అయ్యదేవర కాళేశ్వరరావు మాడపాటి హనుమంతరావు

### -స్మరించుకోవాలి-

ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర – తెలంగాణా రాష్ట్రాలుగా విడివడుతున్న సందర్భంలో ఇరువురు మహనీయులు అయ్యదేవర కాళేశ్వరరావు, మాడపాటి హనుమంతరావు లిరువురినీ స్మరించుకోవలసిన అవసరం ఉన్నది.


అయ్యదేవర కాళేశ్వరరావు, కాశీనాథుని నాగేశ్వరరావు, మాడపాటి హనుమంత రావు–మన ఆంధ్రా మిఠాయ్–యని పాడుకొనేవారు. సమయమూ సందర్భమూ వచ్చినందున– ఆ ముప్వురిలో ఇరువుర్ని యిప్పటివారు మరిచిపోయారు. కానీ– వారిరువురూ మరచిపోతగ్గవారు కాదు. మహనీయులు! సమస్యలు రేకె త్తించే రాజకీయ నాయకులు ప్రబలిన తరువాత రాజకీయాలకతీతంగా, ప్రజాభ్యు న్నతి ధ్యేయంగా సేవల్జేసిన మహనీయుల్నిప్పటి జనతకు తెలియచేయడం అవసరం.

## అయ్యదేవర కాళేశ్వరరావు



మహాత్మాగాంధీ పిలుపుపై స్వరాజ్యోద్యమంలో పాల్గొన్నారు. ఆ ఖద్దరు టోపీ, కళ్ళజోడూ, ఆ కనుబొమ్మ తీరులు, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావును తలపింపచేస్తుంటాయ్. అ కళంక ప్రజాసేవకుదు గ్రూపు రాజకీయాలు లేనివాడు. 1925 – 1930 సం॥ముల కాలంలో విజయవాడ మున్సిపల్ చేర్మనుగా పనిచేశారు. ఉమ్మడి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యునిగా, శాసనసభ్యునిగా పనిచేశారు. ఆంధ్రా యూని వర్సిటీ సెనేటు సభ్యునిగాను, ఆంధ్రా గ్రంథాలయోద్యమ స్థాపకునిగానూ, నేషనల్ ఎడ్యుకేషన్ విజయవాడ అధ్యక్షునిగా, హిందీ ప్రచార సభ ఆంధ్ర ప్రాంత ఉపాధ్యక్షునిగా, అధ్యక్షునిగా ఆయన అంచెలంచెలుగా ఎదగడం కాళేశ్వరరావు ప్రాధాన్యత ప్రాముఖ్యం వ్యక్తిహోదాలో పెంచుకున్నదే. నిజాము రాష్ట్రం భారత సమాఖ్యలో విలీనమయిన సందర్భంలో ఆయన అప్పటి హైదరా బాద్ రాష్ట్ర కాంగ్రెసు శాఖకు ఎంతో నిబద్ధతతో సేవలందించారు. ఇలాంటి యెన్నో పదవులను నిర్వహించి, పదవులకే విలువను తీసుకుని వచ్చిన మహ మనిషి. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత 1956–1962 సం॥రాల మధ్య తొలి శాసనసభాధ్యక్షునిగా శాసనసభను నిర్వహించిన తీరూ, హుందాతనం ఆ పదవికే వన్నె తెచ్చింది. శాసనసభాధ్యక్షస్థాన మార్గదర్శకునిగా నిలిచిపోయినవాడు అయ్యదేవర కాళేశ్వరరావు. పదవులే ఆయన్ను వెదుక్కుంటూ వచ్చాయ్.

## మాడపాటి హనుమంతరావు



తెలంగాణంలో తెలుగుభాషా సంస్కృతుల అభ్యు న్నతికి, తెలంగాణా ప్రజల అభ్యున్నతికీ అనన్య కృషి చేసిన మాడపాటి హనుమంతరావును తెలంగాణాంధ్ర పితామహుడనే చెప్పాలి. 1951 సం॥ములో హైదరాబాదు కార్పొరేషను తొలి మేయరుగా నాలుగేళ్ళు అనితరమైన కృషిచేసారు. 1953 సం॥ములో శాసనమండలి తొలి అధ్యక్షు నిగా పనిచేసిన కీర్తి హనుమంతరావుగారిదే! తెలంగాణా వైతాళికుడు, ఆంధ్రపితామహుడనే బిరుదములు పొందారు. భారతప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదమిచ్చి గౌరవించింది.

చందర్లపాడు పొక్కునూరులో ఆయన 1885 సం॥ము జనవరి 22న జన్మిం చారు. తండ్రి మరణానన్తరం ఆయన హైదరాబాదులోని మేనమామ అన్నయ్యల వద్ద చదువుకున్నారు. వరంగల్‌లోని విద్యాశాఖాధి కార్యాలయంలోని ఉద్యోగంతో ఆయన వృత్తిపర జీవితం ప్రారంభమైంది. హైదరాబాద్‌లో న్యాయశాస్త్రపట్టా నందుకుని న్యాయవాదిగా పనిచేసారు. న్యాయవాది వృత్తిలో ఉంటూనే తెలంగాణా ప్రజల అభ్యుదయానికి కృషి చేసారు. ఉద్యమాలు నడిపారు. కాళేశ్వరరావు వలెనే ఖద్దరుటోపీ శిరోధార్యమైంది. చివరి శ్వాసవరకూ ఆయన హైదరాబాద్‌లోనే ఉన్నారు. 1970 నవంబర్ 11న హైదరాబాద్‌లోనే కన్ను మూసిన హనుమంతరావు గారు ఆంధ్ర పితామహునిగా ప్రజల్లో వినూత్న చైతన్యాన్ని తీసుకుని వచ్చారు. ముఖ్యంగా తెలంగాణా ప్రజలు గుర్తుంచుకోదగిన మహావ్యక్తి. ●

## పట్టు విడుపులు ఆంధ్రుల ప్రత్యేకత!–'తెనాలిరామన్' చిత్రవివాదం రూఢీ చేసింది!

'తెనాలిరామన్' చిత్రంలో శ్రీకృష్ణదేవరాయలు పాత్రను కించపరిచారంటూ చెన్నయ్ తెలుగు సంఘాలు నిరసన ఉద్యమాన్ని లేవనెత్తాయి. తెలుగు నాయకులు ఆ చిత్రాన్ని చూచి 'అబ్బే అదేంవీలేదని సమాధానపడ్డారు. ప్రసిద్ధ పౌరాణిక గ్రంథం పాండురంగమహాత్మ్యాన్ని రచించిన తెనాలిరామకృష్ణున్నే వ్యంగ్యంగా చిత్రీకరించడం వీరెవరికీ బాధకలుగలేదా– యని కొందరు తెలుగువారనడం నాకు వినిపించి నేనూ బాధపడ్డాను.

వళ్ళువారునుగానీ, భారతి కవినిగానీ ఎవరైనా ఎగతాళి చేయగలరా? వ్యంగ్యంగా చూపడానికి 'తెనాలిరాము'ని పేరే కావలసివచ్చెనా? తెనాలి రామకృష్ణుడు దేవీవరప్రసాదుడనీ, శ్రీకృష్ణదేవరాయలు, అప్పాజీలచే గౌరవింపబడినవాడనీ తెలియనివారుంటారా– యని ఓ తెలుగు కవి బాధను విన్నాను.

నేను మాత్రం ఏకీభవించలేదు సుమండీ! తెలుగువారి ప్రత్యేకత– పట్టువిడుపులే కదాయని సమాధానపడ్డాను. ●

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114


**SRI RAJARAJESWARI JEWELLERY**

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653


*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# శ్రీ భాగ్యరెడ్డి వర్మ



తెలుగునాట దళిత జనోద్ధరణోద్యమాల ఆద్యపురుష శ్రేణికి చెందిన వ్యక్తి భాగ్యనగర (హైదరాబాద్)పు శ్రీ భాగ్యరెడ్డివర్మ అక్షఋ లిఖితం చేయతగ్గవాడు. 1906లో జగన్ మిత్రమండలి ఆధ్వర్యంలో హరికథలు, బుర్రకథలు, భజనగీతాల ద్వారా దళితులందరినీ మేల్కొలిపారు. ఇదే 1913 నాటికి 'మాన్య సంఘం'గా మారింది. ఈయన లక్నో, అలహాబాద్, కోల్‌కత్తా, ఔరంగాబాద్ తదితర ప్రాంతాలలో జరిగిన అనేక సభలకు ముఖ్య అతిథిగా పాల్గొని తన ఉపన్యాసాల ద్వారా ఆ కార్యకర్తలను చైతన్య పరిచారు. 'భాగ్యనగర్', 'ఆదిహిందు' పత్రికలను స్థాపించి, వాటికి సంపాదకత్వంతోపాటు అనేక రచనలు చేశారు. 1911లో దేవదాసి (జోగిని) నిర్మూలన సంఘాన్ని 1912లో 'స్వస్తిదళ్' స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు చిత్తశుద్ధితో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1917లో విజయవాడలో 'మేం పంచములం కాదు' అని **'ఆది హిందూమహాసభ'**ను నిర్వహించారు. ఈ సభకు విచ్చేసి ప్రభావితులైన ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు 'మాలపల్లి' నవల వ్రాశారు. ఆ కథానాయకుడు భాగ్యరెడ్డి వర్మగారే. పేరులో రెడ్డి, వర్మలున్నా, జన్మతః ఆయన దళితులు. హైదరాబాద్‌సహా 34 ప్రాంతాల్లో దళిత బాలికలకోసం పాఠశాలలు నెలకొల్పారు. వయోజనుల కోసం రాత్రిపాఠశాలలు నిర్వహించారు. ఆర్యసమాజ్, బ్రహ్మసమాజ్, ఆంధ్రమహాసభ వంటి సంస్థల్లో విశిష్ట పాత్ర వహించారు. స్వయంకృషితో ఆత్మోద్ధరణచేసుకోవాలని, కేరళలోని 'నారాయణగురు'లా దళితులకుద్బోధించారు. హిందూ ధర్మాన్ని వదిలి, ఇస్లాం, క్రైస్తవమతాల్లోకి వెళ్ళవద్దని, మన సమాజాన్ని సంస్కరించుకుందామని, దళితులకు బోధించారు. అంబేద్కర్‌గారి కన్నా ముందటి సంస్కర్త. దళితవర్గాలలో నూతన ఉత్తేజాన్ని కల్పించి, భవిష్యత్ తరాల విముక్తి పోరాటాలకు ఆయన మార్గదర్శకులయ్యారు. ఆయన పేర, హైదరాబాద్‌లో ఒక ఉన్నత పాఠశాల ఉన్నది. ●

# మన మాతృభాష తెలుగును మనమే మాట్లాడడం లేదు! వ్రాతలో రాతలో తెలుగుభాషా స్థాయి దిగజారరాదు!



బ్రిటిషువారున్నప్పుడు రూపాయినోటూ నాణెంపై తొలి పేరే తెలుగులో ఉండేది! జాతీయపతాక రూపకర్త తెలుగువాడే! గాంధీకి సలహాలిచ్చి నోటితో లెక్కలు చెప్పిన ధీమంతుడు, భోగరాజు పట్టాభి తెలుగువాడు! నేతాజీ హిందూ సైన్యంలోని ప్రముఖ పాత్ర వహించినవాడు 'రాజు' తెలుగువాడు! మైనారిటీ కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాలు నడిపి ఆర్థికమాంద్యాన్ని రూపుమాపిన ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు తెలుగువాడు. బ్రిటిష్ న్యాయవాదులను మంచి నీళ్ళను త్రాగించిన న్యాయవాది టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగువాడు!

తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో కోట్లకొద్దీ తెలుగువారున్నా వారు తమ మాతృభాష తెలుగని చెప్పుకోరు. అందువల్ల సగానికి సగం మంది తమిళులుగా, కన్నడిగులుగానే చెలామణీ అవుతున్నారు. మాతృభాషని సగర్వంగా చెప్పుకోగలిగిన పరిస్థితిని తెలుగువారే కల్పించాలి.

తెలుగు వాళ్ళకు, తెలుగుభాషకు సుమారు మూడువేల ఏళ్ళ చరిత్ర ఉంది. ఆంధ్రులను గురించి క్రీస్తుపూర్వ కాలం నుంచి విదేశీ యాత్రికులు రాస్తూనే ఉన్నారు.

ఎన్నిభాషలైనా నేర్చుకోండి. కానీ మాతృభాషలో నేర్చుకుంటే అది తలకెక్కుతుంది. విషయాన్ని తెలుసుకున్న దాన్ని ఎన్ని భాషల ద్వారానైనా వ్యక్తం చేయ్యవచ్చు! ప్రపంచానికంతటికీ మన తెలివితేటలన్ని చక్కగా తెలియజేయగల మనం, మనలో నిక్షిప్తమయమవుతుంది. ఇంగ్లీషుభాష ఇంతగా అభివృద్ధి చెందిందంటే మనమే కారణం. మన తెలుగును అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మన మీద ఉంది.

తెలుగు మాతృభాష కలవారందరూ మొదట తెలుగునే చదవాలి. తెలుగువారికి ఉపయోగపడని వారిని తెలుగువాళ్ళళ్ళనిపించుకుంటారా?

తెలుగువాళ్ళు కలిసినప్పుడు తెలుగులోనే మాట్లాడాలి. ఆంగ్లపదాలను వాడకుండా మాట్లాడటం, ఉపన్యసించటం అలవాటు చేసుకోవాలి. ఇంగ్లీషు పదాలు ఉపయోగిస్తేనే తెలివిగలవాళ్ళమనే భ్రమ అక్కరలేదు.

'ఈ పిక్చర్‌లో నాకు మంచి క్యారెక్టర్ ఇచ్చారు. నేను చాలా యాక్టివ్‌గా, సెన్సిటివ్‌గా యాక్ట్ చేస్తున్నాను. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను' ఇలాంటి కృత్రిమ భాష మనకు అవసరమా?

టీవీ యాంకర్లనడబడే భాషాద్రోహుల్ని ఆంధ్రులు బహిష్కరించాలి. వాళ్ళని దుయ్యబడుతూ జాబులు రాయాలి. తెలుగును తెలుగులా మాట్లాడండని ఒత్తిడి తేవాలి.

తెలుగు 'చ', 'జ'లను సరిగ్గా పలకలేని వాళ్ళకు శిక్షణ ఇవ్వాలి. 'చాలు', 'చక్కగా' 'చందమామ' మొదలైన పదాలు పలకటానికి 'చక్రం' 'చంద్రుడు', 'చంద్రమానం' తెలుగులా పలకటం నేర్పాలి.

'రైస్ కావాలి', 'వాటర్ ఇవ్వండి', 'సాల్ట్ కావాలి' లాంటి పదాలను వాడే వాళ్ళని వెంటనే ఖండించాలి. తెలుగులోనే సంతకం చెయ్యాలి. దీనివల్ల మన మీద మనకు గౌరవం పెరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ పరిధిలో పరభాషని వాడాల్సిన అవసరం లేదు.

శుభలేఖల్ని తెలుగులోనే ముద్రించాలి. ఇతర భాషలవారికి ఇవ్వాలనుకుంటేనే కొన్ని ఇంగ్లీషులో ముద్రించుకోవాలి.

పిల్లలకి తరతరాలనాటి మన పద్యాల్ని పాటల్ని ఆటల్ని నేర్పించాలి. అలాంటి పిల్లలకి వాళ్ళనిచూస్తే పెద్దలకి ఎంతో సంతోషం, ఉత్సాహం కలుగుతాయి! పిల్లలకి జానపద కథలు, నీతికథలు వినే అవకాశం కల్పించండి. పిల్లలెంతో సంబరపడతారు.

ఆంధ్రదేశంలో ఉన్న కార్యాలయంలో తెలుగులోనే వ్యవహరించడం మన కర్తవ్యం, బాధ్యత. అందరికీ అర్థమయ్యే భాషని వదలి పరభాషలో వ్యవహరించడంలో అర్థం లేదు. చట్టప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని కార్యాలయాలు, దుకాణాలు మొదట పెద్ద అక్షరాలతో తెలుగులో నామఫలకాలు రాసిన తరవాత మరే భాషలోనైనా రాయాలి.

ప్రపంచంలో తెలుగుభాషకు అత్యున్నత స్థానం ఉందని తెలుగువారందరూ ఏకనాదంతో నిరూపించిననాడే తెలుగుకు వెలుగు! **(ఓ తెలుగువాడు)** ●

*Compliments from*

**Sri Krishna Bhat**

**When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala**

**WOOD SIDE ANNEXE**

Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

**WOODSIDE**

Ring Road, Tirumala. Ph : 517504

**HOTEL WOODSIDE**

E.Car Street, Tirupathi. Ph : 2284464

# ఓ జగన్మాతా! దారి చూపు తల్లీ!

## నేలపైననే పడుకున్న నిరాడంబరశీలి! వివేకానందుడు!



అమెరికా చికాగో నగరంలో జరిగిన విశ్వమతమహాసభల్లో స్వామి వివేకానంద మొదటి ఉపన్యాసంతోనే విఖ్యాతుడయ్యారు. మొదటిరోజు సమావేశం ముగిసిన వెంటనే ఒక కోటీశ్వరుడు స్వామీజికి తన ఇంటిలో ఆతిథ్యం ఇచ్చాడు. స్వామీజీ సౌకర్యంగా ఉండడానికి అవసరమైన వసతులన్నీ సమకూర్చాడు. కానీ స్వామీజీ ఆ రాత్రంతా నేలపై పడుకొని భారతీయుల బాధలను తలచుకొని విలపిస్తూ జగన్మాతను ఇలా ప్రార్థించారు!

"అమ్మా! జగజ్జననీ! నా దేశ ప్రజలు పేదరికంలో మగ్గుతుంటే ఈ పేరు ప్రతిష్ఠలు నాకెందుకు? నా భారతీయులు ఆకలితో అలమటిస్తూంటే నాకీ భోగ భాగ్యాలెందుకు? అమ్మా! నేను వారికి ఎలా సేవచేయగలనో చెప్పమ్మా! నాకు సరైన దారి చూపుతల్లీ!" –అని నేలపైననే పరున్నాడు.

**ఓ వివేకానాందుడెప్పుడు పుడతాడు!**

**పుట్టడేమోనని పుట్టెడు బాధకలుగుతుంది!**

రామకృష్ణ పరమహంస దీప్తిని, శారదామాత మాతృత్వాన్నీ జగద్విఖ్యాతం చేసిన శిష్యోత్తముడు వివేకానందుడు. రామకృష్ణామిషన్‌ను ఏ సుమూహూర్తంలో ఏ ఉద్దేశంతో వివేకానందులు ప్రారంభించారోగానీ, ఈనాటికినీ ఒక్క భారతదేశంలోనే గాకుండా అమెరికావంటి పశ్చిమ దేశాల్లోకూడా అనితరమైన సేవలు చేస్తోంది.

అయితే యిక్కడ నేను వివేకానందుని ఔన్నత్యాన్ని, ఉదాత్తతను మాత్రమే వ్రాస్తున్నాను.

భారతదేశం దేశ ప్రజల కొసగిన దివ్యరత్నం. ఒక్క చికాగో సర్వమతమహాసభ ఉపన్యాసంతోనే విశ్వంలో 'భారతీయత'కు విలువను సంతరింపచేశారు.

సనాతన ధర్మవిశిష్టతను బహుముఖంగా విశదీకరించారు. వేయిమంది వ్యక్తులు చేయలేని కృషి ఆయనొక్కరే చేసారంటే, ఆయనలో రామకృష్ణ పరమహంస ఎంతటి శక్తి ప్రసారం చేసారో! సమర్థుడైన శిష్యుడుంటే గురువు ఔన్నత్యాన్ని ఉన్నతంగా ఉద్దీప్యం చేయకలుగుతాడు.

**కాషాయం కాషాయం అంటూన్న మూర్ఖుల్లారా!** మీరు డప్పులు కొట్టి చెప్పే 'సెక్యులరిజమ్' హైందవ ధర్మమూలం సనాతన ధర్మమేరా– యని చెప్పాలనిపిస్తుంది. సనాతన ధర్మంలో సమదృష్టి, ఔదార్యం లేకపోతే, అన్యమతస్థులు అన్యప్రాంతీయులు భారత దేశంలో బ్రతకగలిగేవారు కాదు! తల్లిపాలు త్రాగుతూ ఆ తల్లి రుధిరాన్ని జుర్రుకోవాలని చూడకండి.

నేలమీదనే పడుకున్నాడెందుకు? తన దేశీయులు ఆ మాత్ర నేల నీడ దొరక్కుండా దీనావస్థలో ఉన్నారనీ, అలాటి వారందరికీ 'నీడ' లేకుండా అవస్థ పడుతున్నపుడు తాను పట్టుపరుపు మంచాలపై పరుండలేనన్నాడు.

దౌర్భాగ్యుల్లారా గ్రహించండి! దాస్యం నుండీ విడివడి, దాస్యంలోకి నెట్టివేస్తున్న అధికారత్వానికి దాసులు గాకండి! భరతగడ్డపై పుట్టిన మగసిరిని మట్టిలో కలపకండి! ●

# చెన్నయ్ ఆకాశవాణిలో అచ్చ తెలుగు కార్యక్రమాలు!

## -నాగసూరి వేణుగోపాల్ నవనవోన్మేషణం-

శ్రవణ కార్యక్రమాన్ని మించి సభ్యశీల కార్యక్రమం ఉండదు! అశ్లీలతలకు తావివ్వని అద్భుత కార్యక్రమం ఆకాశవాణి కార్యక్రమం. నేను మద్రాసు వచ్చిన క్రొత్తల్లో సాహితీపరులూ, కళాకారులతో రసస్పందనా కార్యక్రమాలు వచ్చేవి. రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యా, రేడియో తాతయ్యలతో ఎన్నెన్ని కార్యక్రమాలొచ్చాయో! నెమరవేసుకొనే నెమ్మనం పోయింది. రీసా రేడియోనో, మర్ఫీ వాకింగ్ లేదా పోర్టబుల్ పెట్టుకుని, ఎక్కడైనా ఏ సమయంలో నైనా శ్రవణమాధుర్యం పొందేవారం. టి.వి. వచ్చింది, ఆకాశవాణి కార్యక్రమాలు హైదరాబాద్ వెళ్ళిపోయాయి. సిలోన్ రేడియోలో చక్కని పాటలు వచ్చేవి. అవీ కొండెక్కి పోయాయి.



ఆంధ్రరాష్ట్రం విడివడిన తరువాత దూరదర్శన్‌లో గంటపాటు వచ్చే తెలుగు కార్యక్రమాలు కూడా గంటకొట్టాయి. ఈ విషయంగా మద్రాసు వచ్చిన అప్పటి కేంద్ర సమాచార శాఖా మంత్రి మాన్యశ్రీ జయపాల్‌రెడ్డిగార్ని ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పు డడిగితే– "లండను వెళ్ళి మీ రేడియో, దూరదర్శన్‌లో తెలుగు కార్యక్రమాన్ని పెట్టమని అడగ్గలరా?" యని ఎదురుప్రశ్న వేసారు. అప్పుడు దూరదర్శన్ డైరెక్టర్‌గా ఏ. నటరాజన్ ఉండేవారు. రేడియోస్టేషను డైరెక్టర్‌గా ఉండే ఆయన్ను మరచిపోయాను. అలాగే ఆకాశవాణినీ మరచిపోయాను. కానీ ఆనాటినుంచీ యీనాటివారకూ రేడియోస్టేషన్‌లో ఉండే అమ్మాయి గజగౌరిని మరచిపోలేదు. ఉగాది ముందు చేసే కార్యక్రమం మించి వేరే కార్యక్రమం చేసిన దాఖలాలు నా వరకయితే తెలియవు. వినికిడి.

నాగసూరి వేణుగోపాల్‌గారు వచ్చిన తరువాత ఆకాశవాణిలో తెలుగు శ్రవణ సౌరభాలు వెల్లివిరుస్తున్నాయ్. సామాన్యుడనైన నన్ను కూడా ఓ గోష్ఠి కార్యక్రమంలో పాల్గొనేట్టు చేసారు. గోష్ఠీ జరిపిన వారు సంతృప్తిగా ప్రశ్నలడగక పోవటం నాకో లోటుయనిపించినా, ఆకాశవాణి కేంద్రంలో అడుగుపెట్టి మైకు ముందు కూర్చుని మాట్లాడే అవకాశం నాకు నాగసూరిగారే కల్పించారు. గజగౌరిగారు నాకు సూచనలిస్తూ ఉత్తేజపరిచారు. నేనే గాకుండా చెన్నయ్ మహానగరంలో యెక్కడెక్కడో ఉన్నవారిని గుర్తెరిగి కార్యక్రమాలు జరుపుతున్నారంటే నాకెందుకో ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఆంధ్రజ్యోతి చెన్నయ్ ఎడిషన్‌లో ఓ వారం రోజులు ఈ రేడియో కార్యక్రమాలు గురించి ముందుగా తెలియచేయడం సంతోషంగా ఉన్నది. ఈనాడు, సాక్షి పత్రికల స్థానిక ఎడిషన్లు రోజువారీ కార్యక్రమాలు తెలుపుతున్నారు. ఇంకా విపులంగా కార్యక్రమాలను తెలుపుతూ ఉంటుంటే అందరి నోటా తెలుగు ఆకాశవాణి ఉవ్విళ్ళూరించగలదు. ప్రైవేటు టివి చానళ్ళలో ప్రసారవేత్త వ్యాఖ్యలనూ, సాంప్రదాయ విరుద్ధమైనవారి ఆహార్యాన్నీ చూస్తున్నప్పుడు బాధ కలుగుతున్నది. దాహార్తికి చలివెంద ఉపశమనం కల్పించినట్లే అవుతుంది. ●

# కవుల కాణాచి రాజమహేంద్రవరంలో జన్మించారు!
# మహామహుడు కందుకూరి వీరేశలింగం!
## - సాహితీ కాణాచి చెన్నపట్నంలో తుదిశ్వాస విడిచారు!



కందుకూరి వీరేశలింగంగారి పేరుచెప్పగానే ముందుగా సంస్కరణవేత్త జ్ఞాపకంకు వస్తారు. ఆపైన సామాజికాభ్యుదయ పత్రికా రచయిత స్ఫురణకు వస్తారు. ఆ తలపాగా సంఘసంస్కరణ భద్రకుడని, ఆమీసాలు పరువుగల అభ్యుదయ పత్రికా రచనకు చిహ్నాలనీ చెప్పుకోవడంలో తప్పులేదు. కంఠమున బంధించబడిన బొత్తాములు- ఆయననుభవించిన కష్టాలను కంఠములోనే బంధించుకున్నారు. గానీ- శరీరావయవాలకు దిగనీయలేదు. ఆయన జీవించినది ఎనిమిదిపదులే! కానీ ఆయన పేరు పద్దెనిమిది పదుల వరకూ జీవిస్తూనే ఉన్నది. రాజమండ్రి వెడితే ఇప్పటికినీ హితకారిణి సమాజం సప్తగోదావరీమ తల్లికి పాపిడబొట్టుపెట్టినట్లుగా కనిపిస్తుంది.

బాల్యం నుండీ బాధిస్తున్న ఉబ్బసం వ్యాధి కందుకూరినంతగా కందింప చేయలేదు గానీ కందుకూరివారి ఆరుపదుల వయసులో ఆయన సతీమణి రాజ్యలక్ష్మిదేవి మరణించడం- ఆయనకు భరించలేని బాధయ్యింది. ఆయన అంతక్రితం నిద్రరాని భీకర రాత్రుళ్ళను నిబ్బరంగా గడిపారు. భార్యలేని ఒంటరితనం ఆయన్నెంతో కుదిపివేసింది. అప్పటికి ఆయనకు ఆరుపదుల వయసు మాత్రమే!

ఆయన 'అభిజ్ఞానశాకుంతలం'లో కణ్వమహర్షి- "కొందలమందెదెందము శకుంతల తానపుడు ఏగునంతయో" అన్న 'శకుంతలా' కథానుసారంగా వ్రాసిన పద్యంలోని విచారం ఋషీసత్తముడైన కందుకూరివారికి అనుభవేద్యం అయింది. తనొంటరి నయ్యాననుకొనేవారు. ఆయనకు ఏసమయంలో ఏఏవి కావాలో చూచే జీవిత భాగస్వామిని యెక్కడ? ఆవిడలేని జీవితాన్ని ఊహించడం దుర్భరంగా తోచింది. అదేమైనా సామాన్యమైన విషయమా ఎవరు తన్ను ఆదుకోగలరు! ఆయన ఆవేదన ఓ ప్రక్క! ఆయన ఉబ్బసవ్యాధి బాధ మరోప్రక్క, కర్తవ్యంగా భావించి, నిర్వహిస్తోన్న ఉద్యమాలో ప్రక్క త్రిశంకునరకంగా తోచాయ్. హితకారిణీ సమాజంలో తాను ఆదుకున్న కుటుంబాలున్నాయి. వారు ఆసరా ఉండగా తనకే కొదవా? అనుకున్నారు. వారెవ్వరిలోనూ ఆదుకునే స్వభావంగానీ, కనీస స్పందన కానీ కనిపించలేదు. ఆయన ఎవ్వరినీ నిందించలేదు. వారి స్వభావాన్ని ఆయన తప్పుగా తలంచలేదు.

ఆపద సమయంలోనే ఆపద్బాంధవుడైన పరమాత్మ ఏదో మార్గం చూపిస్తాడు. వితంతు వివాహాల్ని చేసి అభాగ్యులైన పడతులకు ఆశ్రయం కల్పించినవారిలో మంగమ్మ అనే ఓ నడివయసు స్త్రీ వీరేశలింగంగారికి సేవల్జేయడానికి ముందుకు వచ్చింది.

స్థానిక పత్రికల ఆకలికి ఏదో విషయం కావాలి! ఆనాడే అలాంటి కారు కూతల పత్రికలున్నాయ్! వీరేశలింగంగారి మనస్సు తాపానికి గురయింది. తిట్టేవారిని తిరిగి తిట్టడం ఆయనకు మనస్కరించిన విషయం. ఆ దశలో ఆయన తన ఆత్మకథను వ్రాయాలని నిర్ణయించుకున్నారు. ఈ సంకల్పం 1910 సంవత్సరంలో కలిగింది.

కందుకూరి సంస్కారవంతుడూ, సమాజహితైషి- పురాణేతిహాసాల్లో కథల్లోగల సంస్కార, హితైషయక విషయాలనే సంస్కరణాభిలాషిగా ఆయన ఆచరణలో పెట్టిన మహోదాత్తుడు. తనకుతానుగా చరిత్రను వ్రాయనున్నాడని తెలియగానే సుప్రసిద్ధ సాహితీవేత్త కొమర్రాజు లక్ష్మణరావుగారా గ్రంథాన్ని ముద్రింపచేస్తానని 'ధీమా' వ్యక్తం చేయడంతో కందుకూరి ఆత్మకథా రచనంలో మూడేండ్లు శ్రమించారు. అప్పుడే ఆయనకు వృద్ధాప్యబాధతోబాటు ఆర్థిక బాధలు తోడయ్యాయి.

**ఎంతటి మహామహులైనప్పటికినీ చివరి రోజులు విషాదాంతంగా ముగిసాయని కందుకూరివారి చివరిరోజులే నిదర్శనం!**

మద్రాసు విశ్వవిద్యాలయం వారి పేపర్లు దిద్దుతూ వచ్చే ఆదాయం- భార్యా మరణంతో చేయలేనన్నాను, ఆ ఆదాయం కూడా పోయింది. ఎందరికో ఆర్థి కంగా తోడ్పడిన కందుకూరికే ఆర్థిక యిబ్బంది కల్గింది. ఈ విషయాన్ని గ్రహిం చిన మరో సంఘసంస్కర్త, సమాజహితైషియైన రఘుపతివెంకటరత్నంనాయుడుగారు పిఠాపురం రాజావారికి చెప్పి, 3000 రూపాయల తక్షణ సహాయం, నెలకు రూ.60ల పారితోషికం ఏర్పాటు చేయించారు.

అప్పటికి కందుకూరివారి వయసు ఏడు పదులు దాటింది. ఆయనకు తెలుగు కవులు గ్రంథాన్ని రచించాలనే అభిప్రాయం కల్గింది. వృద్ధాప్యం ఆయన శరీరానికేగానీ, ఆలోచనకూ మనస్సుకూ రాలేదు. కానీ ఆ గ్రంథం పూర్తి చేయాలంటే సాహితీ కాణాచియైన చెన్నపట్నం వెళ్ళాలి. చీటికీమాటికీ రచయితల వివరాల కోసం చెన్నపట్నం వెళ్ళనవసరం లేకుండా ఉండేందుకు రాజమండ్రీలోనే ఓ మంచి గ్రంథాలయం ఏర్పరచాలి.

తన ఆంతర్యంలో గల విషయాన్ని 1919 సం॥ము ఏప్రిల్ 16న తన జన్మదినం వైభవంగా జరిపిన మిత్రుల సభలో వెల్లడించారు. మిత్రులందరూ హర్షధ్వానాలు చేసారు. ఆ సభ జరిగిన 3 రోజుల అనంతరం చెన్నపట్నం బయలుదేరారు. తనకు వీడ్కోలు యిచ్చిన మిత్రులకు ప్రత్యభినందనం చేస్తూన్న ఆయన మోములో చిన్న విచారకళవళికలు చోటు చేసుకున్నాయ్. "నేను తిరిగి రాజమండ్రీ రాగలనా?" అంటూ అనుమానం వ్యక్తంచేసారు. ఇలాంటి విషాద మాటలు వినడానికే **తథాస్తు దేవతలు** పొంచి చూస్తూంటారు. చెన్నపట్నంలోని కొమర్రాజు లక్ష్మణరావుగారు వారిని స్వాగతిస్తూ, తమ ఇంటికి తీసుకుని వెళ్ళారు. వారింట్లో ఉంటూనే, వణకుతున్న చేతులను నిబ్బరంగా పట్టుకుని అతి కష్టమ్మీద కవులచరిత్రను వ్రాయడమూ, అచ్చయి వచ్చిన పేజీ ప్రూఫుల్లోని తప్పులుదిద్దడం చేస్తూ, క్షణమైననూ విరామం లేకుండా, వ్రాయవలసిన రచయితలను గూర్చి వ్రాస్తూండగానే, ఒకరోజు 104 డిగ్రీల జ్వరం బాధిస్తున్నా రుగ్మతను లెక్కించకుండా, అతి చురుకుగా రచన పూర్తిచేయాలనెడి తపన, సహకరించని శరీరంతో వారి కలం తలపడింది.

కందుకూరి వారిపై గల వాత్సల్యంతో డా॥ ఆచంట లక్ష్మీపతిగారు, అప్పటి కప్పుడు ఆయుర్వేద మందులను తయారిస్తూ, పాలతో కలిపి స్వయంగా నోటి కందించారు. రచయితల గ్రంథం ముగింపు దశకు వస్తూన్నట్లే, కందుకూరివారి జీవనఘడియలు ముగింపుకు వస్తూన్నాయ్. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు కందుకూరివారు ఆరోగ్యంగా ఉండాలని తరచూ వస్తూ చూస్తున్నారు.

మే 26వ తేదీ రాత్రి వీరేశలింగంగారి ఆరోగ్యం విషమించింది. వారినెలాగైనా స్వస్థుణ్ణి చేయాలనెడి డా॥ లక్ష్మీపతిగారి శ్రమ ఫలించలేదు. కందుకూరి చివరి శ్వాస విడిచారు. చివరి కోరిక ప్రకారం వారి పార్థివదేహాన్ని రాజమండ్రీ చేర్చి దివంగత సతీమణి రాజ్యలక్ష్మి సమాధి ప్రక్కనే సమాధి చేయాలనుకున్నారు. చివరికి అస్థికల్ని మాత్రమే తీసుకుని వెళ్ళి సమాధి చేసారు. ●

# సమాజ సంస్కరణకు తొలిగా నడుము కట్టినవాడు - సామినేని ముద్దు నరసింహుడు!

గౌతమీ తీరపుణ్యమేమోగాని సంఘ సంస్కర్తలూ, కవులూ, రచయితలూ, పత్రికా సంపాదకులూ రాజమహేంద్రవరం (ఇప్పటి రాజమండ్రి) లోనే పుట్టారు. ఆదికావ్యంగా గౌరవస్థానం పొందిన మహాభారతగ్రంథ ఆంధ్రీకరణం ఆ పట్టణం లోనే ఆరంభమైంది. ఆదికవిగా కీర్తింపబడిన నన్నయభట్టారకుడు అక్కడే గంటం పట్టారు. సంఘసంస్కర్తా వ్యావహారిక భాషారచయితయైన కందుకూరి వీరేశలింగంగారు అక్కడే పుట్టారు.

వీరందరికీ పూర్వం రాజారామమోహన్‌రాయ్‌లా, ఈశ్వరచంద్రవిద్యాసాగర్‌లా అభ్యుదయభావాల రచయిత తెలుగు సంస్కర్తగా పుట్టిన వాడొకడున్నాడు. ఆయనే సామినేని ముద్దునరసింహుడు. చరిత్రకెక్కని అభ్యుదయభావాలకు ఆద్యుడు, అభ్యుదయ రచయిత, సమాజశ్రేయః కాముడు.

అది బ్రిటిష్‌వారి కాలం. పాలనాకాలానికి పూర్వం ఈస్టిండియా కంపెనీగా భారతదేశగడ్డపై కాలూనిన కాలం. సామినేని వంశపూర్వీకులు బ్రిటిష్‌వారికి దుబాసీలుగా పనిచేసారు. తరువాత తరువాత వారు పాలన చేపట్టిన కొత్తలో సామినేని వంశీకులు న్యాయశాఖోద్యోగులుగా పనిచేసారు. అది 1862వ సంవత్సరంగా పేర్కొనవచ్చు. రాజమహేంద్రవరం, సీతానగరం, పెద్దాపురం ప్రాంతాలలో రెండవ తరగతి మునసబుగా వారు పనిచేసినట్లు తెలుస్తున్నది ఆ ఉద్యోగం కారణంగా సామాజిక విషయాల పట్ల రుగ్మతలపట్ల సామినేనికి అవగాహన ఏర్పడింది. సహజంగా హేతువాది కావడం వలన సంస్కరణల పట్ల, దృష్టిని సారించారు. ఛాందసవాదుల ఆగ్రహానికి గురియై, ఒకటిరెండు స్థానాల మునసబుగిరి నుంచీ, మూడవస్థానానికి పరిమితం కావడం జరిగింది.



సామినేని సామాజిక కార్యకర్తగా అవిరామకృషిచేస్తున్న కాలంలోనే పిండారీలు మనదేశంపై బడి దోచుకుని పోతుండేవారు. ఒకసారి సామినేని ఒంగోలు సమీపము నున్న కొత్తపట్నంలో జరిగిన ఓ పెళ్ళికి వెళ్ళడం జరిగింది. అది రాత్రిసమయం ఆ పిండారీ దుండగుల దండు దోచుకోవడానికి వచ్చింది. అది జూచి పెళ్ళికొచ్చినవారు కొందరు భీతిల్లుతూ పారిపోతున్నారు. సామినేని ఒక్కడే నిలిచి ఏడుగురు దుండగులను హతమార్చడంతో, తక్కినవారు భయపడి పారిపోయారు. పెళ్ళివారు హమ్మయ్య గండం గడిచిగట్టెక్కాం అనే సంతోషం, ధీమాతో పెండ్లి జరిపించారు. సామినేని కత్తిసాములో ప్రవీణుడు. దురాచారములను పారద్రోలడంలో వీరనరసింహుడు. సమాజంలో బూజుపట్టిన ఛాందసాచారములను దూయబట్టడంలో ఘనుడు. ఆయన కత్తేకాదు, కలం కూడా పదునైనదే! చాల వరకూ కలం ద్వారానే మూఢాచారాల మౌఢ్యాన్ని ఛేధించాడు. సంస్కరించడంలో విజయం సాధించారు. తెలుగు భాషాపరమైన దుష్కర సమాసాలను కూడా సంస్కరించి, సామాన్యులకు పఠనీయంగా ఉండేట్టు వ్యవహారికభాషగా మార్పు చేసినవాడు సామినేనియే! స్త్రీవాద రచయితగా కూడా ఆయనెంతో కృషి చేశారు. నిజం చెప్పాలంటే స్త్రీవాద సంస్కరణా సాహిత్యానికి సామినేనే ఆద్యుడని చెప్పాలి. సమాజంలో విశృంఖలంగా కొనసాగుతున్న మూఢాచారాలూ, మూఢమౌఢ్య విశ్వాసాలతో జనంమధ్య చిమ్మచీకట్లు ఆవరించాయనీ, వీటిని తునుమాడితేగానీ అరుణోదయ కాన్తుల ప్రయోజనం ఉండదని, కాలికి గజ్జెకట్టినట్లు తెలుగు ప్రాంతం నలుమూలలా తిరిగి, జనుల కళ్ళను తెరిపించిన వేగుచుక్క సామినేని ముద్దునరసింహుడు.

కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తులకు ముందే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు సామినేని ముద్దునరసింహుడు. 1853వ సం॥ములోనే సామినేని హితసూచని గ్రంథాన్ని రచించారు. అయితే ఈ గ్రంథాన్ని తొమ్మిది సంవత్సరాలనన్తరం ముద్దు నరసింహం కుమారుడు రంగప్రసాద్ ముద్రింపచేసారు.

హితసూచనిలో వివిధ సంస్కరణల సూచిగా ఎనిమిది వ్యాసాలున్నవంటారు. వ్యాసం ఒక్కటైనా అందు పలు అంశాలను తర్కించి నిగ్గు తేల్చారు. వీటిని ప్రమేయాలుగా పేర్కొన్నారు. తొట్టతొలి ప్రమేయమే విద్యా ప్రమేయం. విద్యలేనివారు వింత పశువులనుకున్నారోయేమో! గ్రంథ విజ్ఞానం తెలుగే అయినప్పటికినీ– వాటి విజ్ఞానాన్ని సామాన్యులకు అవగాహనమయ్యేలా, సుస్పులభశైలిలో ఉండాలి. స్త్రీపురుషులిరువురికీ విద్యాజ్ఞానం అవసరం. ఇది కేవలమూ పాఠశాలలకే పరిమితంగాకుండా నిరక్షరాస్యులకు వినిపించినపుడు కూడా– వారికి అర్థమయ్యేట్లుండాలి. ముఖ్యంగా స్త్రీలు విద్యావంతులు కావాలి. వారు విద్యావంతులైతేనే సమాజం, పుట్టబోయే సంతానం విద్యావంతులయ్యే అవకాశం ఉంటుంది. 'ఋ' అనే అక్షరాన్ని 'రు'గానూ, 'ఱ' అనే అక్షరాన్ని 'ర'గాను మార్చినది ముద్దునరసింహుడు ఆద్యుడంటారు! భాషకు వ్యవహారిక భాషా నిర్దేశం చేసినవాడూ, భాషలోని జటిలత్వాన్ని సులభతరం చేసినవాడూ, అశ్లీల సాహిత్యంపై అభ్యంతరం తెలిపినవాడు ముద్దు నరసింహమే! (అప్రస్తుతమైనప్పటికినీ ఇక్కడొక విషయాన్ని చెప్పక తప్పదు. మన తెలుగు సాహిత్యంలో ముద్దుకృష్ణుడనే రచయితే ఉండేవారు. ఆయన వ్రాసే ప్రతీవాక్యమూ ముద్దుగానే ఉండేది) పండిత పామరరంజకంగా సాహిత్యం ఉండాలన్నదే సామినేనివారి ఆశ, ఆశయం అనడం కూడా అతిశయోక్తి కాదేమో!

రెండో ప్రమేయంలో వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రతంత్రములతో రోగం కుదరదన్నారు.

మూడో ప్రమేయం స్పర్శవేది! సువర్ణం తయారు చేసే విద్యలు లేవనీ, ఉన్నాయనుకోవడం మూఢత్వమన్నారు.

నాలుగో ప్రమేయంలో జంతువులకు భాషలు లేవనీ, అవన్నీ ఊహాగానాలనీ కొట్టిపారేసారు.

అయిదో ప్రమేయం పిశాచాలూ, భూతాలు దెయ్యాలూ, భూతాలు లేవనీ, అవి ఉన్నాయనుకోవడం 'భ్రమ' అని తేల్చి చెప్పేసారు.

ఆరో ప్రకరణంలో మంత్రాలూ, పరకాయ ప్రవేశం, చేతబడులు, సోది, ప్రశ్న బూటకాలన్నారు.

ఏడో ప్రకరణంలో అతీంద్రియజ్ఞానం, దివ్యదృష్టిని కూడా ఆయన విశ్వసించలేదు. ఎనిమిదవ ప్రమేయం వివాహం విషయంలో వధూవరుల పరస్పర అంగీకారానికి ఓటువేసారు. పాణిగ్రహణాన్ని త్రోసిపుచ్చలేదు. స్త్రీ పునర్వివాహం తప్పులేదన్నారు.

సామినేనివారి వ్యావహారిక భాషా వాదం సంస్కరణ గురజాడ అప్పారావుగారికీ, గిడుగురామమూర్తి పంతులుగారికీ అలవడిన విషయమా– అనే విషయాల్ని ఈ వ్యాసమూలకర్త ఎ. రజాహుస్సేన్ గారికి మాత్రమే తెలియాలి!

ఆయన మునిమనవడు ముద్దుకృష్ణ 1959వ సం॥ము మే నెల 1వ తేదీన వెలువడిన 'సంస్కృతి' పక్షపత్రికలోని వ్యాసం తనకు మూలం అంటారు ఎ. రజానీ హుస్సేన్. 1982వ సం॥ము వరకూ నేను నడిపిని నా 'సినీరమ' ఇతః పూర్వం నడిపిన 'మధురవాణి' 'మధురిమ', బాలరాజ్యం పత్రికలూ, నా పుస్తకాలూ లేనపుడు– ఒక రచయిత 1862 సం॥ములోని సామినేని ముద్దునరసింహం గూర్చి వ్రాయడం నాకెంతో అభిమానం కలుగజేసింది. ●



# మా వేంకట సాయీ నిలయం ధన్యగృహస్థాశ్రమం





యన్మనిషి పదాంబోజు - రజఃకణ పవిత్రతమ్
తదేవభం నోచేత్- 'భ'కారస్త్రలుప్యతే!

-అని సద్గురువరేణ్యులు శ్రీమలయాళ స్వామివారు భర్తృహరి మహోదయుని 'ధన్యో గృహస్థాశ్రమః' సూక్తిని పదేపదే చెబుతూ వచ్చారని 'వేదాంతభేరి' పత్రిక వాక్రుచ్చింది.

సాధుసజ్జనులు, పీఠాధిపతులు, అవధూతలు, వేదవేదాంగవిదులు తమ పాదధూళితో నా భవనాన్ని పావనం చేసారు. ఇక్కడే భిక్షలందుకున్నారు. ఇక్కడే తమ పీఠాలతో వచ్చి పూజలూ చేసారు. సద్గురువులు శ్రీ బషీర్‌బాబా సాయి మహోత్సవాలను యిక్కడ జరిపారు.

నేను యిల్లు కట్టుకుంటాననీ, ఆ ఇంటికి 'వేంకటసాయీ నిలయ'మని నామకరణం చేయమని బషీర్‌బాబా భవిష్యత్తుని ముందుగానే చెప్పారు. ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేసుకుంటానని, చిత్ర నిర్మాణంలో అడుగుపెట్టి ఆరేడు చిత్రాలను నిర్మిస్తాననీ చెప్పారు గానీ, - తీసిన చిత్రాలన్నీ విడుదలవుతాయని చెప్పలేదు. కష్ట అరిష్టాలు పడతావు, నీవు కొలిచే వేంకటేశ్వరుడూ, సాయినాధ్ సద్గురువుల అనుగ్రహం వలన అన్నీ అధిగమిస్తావురా- అని ఆశీర్వదించారు. ఇవన్నీ నిజమయ్యేనాటికి బషీర్‌బాబా సిద్ధి పొందారు.

మా మామగారికీ, మా అత్తగారికి బషీర్‌బాబా అంటే అమిత గౌరవం, ఆరాధనా భావం. వారు చివరిశ్వాస విడిచేముందు కూడా బషీర్‌బాబానే తలచుకున్నారు. ఆయన విభూతినే నుదుట దిద్దమన్నారు. బషీర్‌బాబా స్వగ్రామమైన చెన్నూరులోని పుష్పగిరి శంకరాచార్య శ్రీ మభినవోద్దండ భారతీతీర్థస్వామి స్వగ్రామం. స్వామివారితో నాకు ప్రగాఢమైన అనుబంధం, ఆరాధనా భావం యేర్పడింది. వారితో కలిసి మా దంపతుల దక్షిణదేశ యాత్రలు చేసాం. కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠం రజతోత్సవాల్లో పాల్గొన్నాం. అప్పటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వామి అపారమైన వాత్సల్యం చూపారు. అలా అలా ఎందరో గురువులు నా అభ్యున్నతికి ఆశీస్సులందచేసారు. పుష్పగిరివారితో అనుబంధం ప్రగాఢవంతంగా, సుదీర్ఘంగా సాగింది. పూర్వాశ్రమంలోని వారి అన్నతమ్ములు, ఆయా అన్నతమ్ముల బిడ్డలు మా యిల్లును తమ ఇల్లుగా భావించి వస్తూపోతూండేవారు. పుష్పగిరి పీఠాధిపతులతోనే కాంచీపురం వెళ్ళి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి వారి దర్శనం చేసుకుని, వారి ఆశీస్సులను పొందడటం- వారు నాకు కుంభకోణంలో జరిగిన ఓ సంస్కృత వార్షిక సభ సందర్భంగా, వారి కరకమలముల మీదుగా ఆవిష్కరింపబడిన ప్రత్యేక సంచికను ఆశీర్వదిస్తూ ప్రదానం చేయడం, నాలో ఏదో మహత్తరమైన భారత సాంస్కృతీభావాన్ని మొలకెత్తించింది. 'ప్రముఖాంధ్ర'లో భారతీయ భావనను ప్రస్ఫుటింపచేయడాని కదొక మహత్తర సందర్భం. పరమాచార్య వారికి మా గోటేటి వంశీకుల పట్ల వాత్సల్యం యెక్కువ. మా చినతాతగారి మనుమడు (నాకు అన్న అవుతాడు) డా॥ గోటేటి సూర్యనారాయణమూర్తి పరమపవిత్రంగా కొత్తఖాదీ కాషాయి వస్త్రాన్ని తీసుకుని వెళ్ళి యివ్వగా ఆయన తన పుట్టినరోజున ఆ వస్త్రాన్ని మాత్రమే ధరించేవారు.

ఇలాంటి ధర్మకార్యాల్లో, క్రియాశీలక ధర్మాన్ని, దానాన్ని, సాధు సంగత్వానికి మా **'గోటేటి' వంశం** నెలవైనదంటే నేనెంతో సంబరమందుతూంటాను. ఈ 82 సం॥రాల వయసులో ఊహనెరిగిన పన్నెండవ సంవత్సరం నుంచీ- వరిధనం, పాలకొల్లుల నీటిప్రభావమేమో, ఎంతోమంది పాలకొల్లువారిని చెన్నయ్ తన మడిలో కూర్చుండపెట్టుకుని, పెంచి పెద్ద చేసింది. నా వేంకటసాయి భవనం యొక్క విశేషమేమోగానీ, నేను ఇల్లు నిర్మించిన వీధి వరుసలో ఇటూ అటూ ప్రక్కన ఉత్తర, దక్షిణ దిశల్లో ప్లాటు ఓనర్ల, ఇండ్ల స్థలములేగానీ, ఇళ్ళ నిర్మాణం జరుగలేదు. ఎదురు వరుసలో మాత్రం హౌసింగ్ బోర్డు కట్టిన ఇండ్లు (వాటినే మొట్టమాడిలంటారు) మిద్దెటెండ్లే ఉండేవి. వారందరూ నన్ను కంటికి రెప్పగా చూచుకునేవారు. అప్పటికీ 49 నెం. బస్సు వచ్చేది. ఆ బస్సు ఎక్కాలన్నా, దిగాలన్నా - మా యింటికి కిలోన్నర దూరంలో అశోక్‌స్థూపం వద్దకైనా వెళ్ళాలి. లేదా మాయింటికి ఎదురుగా ఉన్న బాలకృష్ణవీధి మీదుగా ఆర్యగౌడర్ రోడ్డులోని అయోధ్యామండపం స్టాపుకయినా వెళ్ళాలి.

ఇలా ఇంతటి పొడుగు చాంతాడులా చెప్పడానికో కారణం ఉంది. ఇల్లు కట్టడానికి ఇసుక, ఇటుక, ఇనుము, సున్నం, సిమెంటులను నేను తరలింపచేసాను కానీ- శివారులోని కన్నమ్మపేటలోని భజనకోయిల్ వీధినుంచి టి.నగర బసు స్టాండుకు (అరకిలోమీటర్) దూరం నడిచి వెళ్ళి, బస్సుయెక్కి పశ్చిమమాంబళంలోని అయోధ్యా మండపం వద్దదిగి, ఓ కిలోమీటర్ దూరంలో ఉన్న గృహనిర్మాణస్థలికి నడచివెళ్ళిన నా భార్య సత్యవతి కష్టాలు తరచి తలచినపుడు మానసికావేదనంతో తడియారుచున్న మనసు, హృదయాన్ని తడుపుతూ, తడమారుతూండగా ఈ వ్యాసాన్ని ప్రారంభించాను.

నా జ్యేష్ఠకుమారుడు వేంకటేశ్వరరావు పుట్టి చెన్నయ్ రావడంతో ఇంటి నిర్మాణం తలంపు కల్గడం, రెండవ కుమారుడి నారాయణరావు జననవార్త తెలియగానే ప్రభుత్వం ఇంటి స్థలం యిస్తున్నట్టు తెలియచేసింది. **తడిసి, అలసి సొలసిన కలం వ్రాయనీయడం లేదు. మరు సంచికలో కలుసుకుందాం. (సశేషం)**


Lovely Stay at Holy Tirupathi    The Gateway of Lord Balaji

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"



ధర రూ. 200/- మాత్రమే

ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు

Fengshui Lucky Coins



ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణం సాధారణ నాణం వలె గుండ్రంగా వలయాకారంలో ఉండి మధ్యలో రంధ్రంతో ఉంటుంది. మధ్య రంధ్రం భూశక్తిని, నాణం యొక్క వలయం స్వర్గశక్తిని సూచిస్తుండగా ఆ నాణానికి కట్టబడియున్న ఎర్రరిబ్బన్ మానవశక్తిని సూచిస్తుంది. అంటే మానవ, స్వర్గ మరియు భూ శక్తులను ఐక్యం చేసి ఆ రెండు ప్రాంతాలందుగల సంపదను ఆకర్షించే అయస్కాంతంగా పనిచేస్తుంది ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు. ఈ నాణాలను బిల్‌బుక్, ఆర్డర్ బుక్, బ్యాంక్ పాస్‌బుక్, లాకర్, బీర్వా, గల్లాపెట్టె, కంప్యూటర్, బ్రీఫ్‌కేస్ మొదలైనవాటిల్లో ఉంచితే ఇక ఆ పెట్టిన చోట మనీ రొటేషన్ బాగుంటుంది అంటే ధనానికి కొరతే ఉండదు. మనీపర్సు, సూట్‌కేస్‌లో పెట్టుకుని మీతోపాటు నిరంతరం ఉంచుకుంటే ఎల్లవేళలా విజయం మీదే!

మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం
Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam
Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
*T&C Apply
Ph. : 044-24837505, 09840259871
Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



86

## పద్నాలుగవ అధ్యాయము - గుణత్రయ విభాగయోగము

**21. కైర్లింగైః త్రీన్గుణానేతా నతీతో భవతి ప్రభో**
**కిమాచారః కథం చైతాం స్త్రీన్గుణానతివర్తతే**

అర్జున ఉవాచ = అర్జును డడిగెను.

**వ్యాఖ్య :–** మూడుగుణములను దాటినవాడు జన్మమృత్యుజరాదుఃఖములనుండి విడివడి అమృతత్వము (మోక్షము)ను బొందునను భగవద్వాక్యమును వినినవెంటనే అర్జుననకు ఆ గుణము లెట్లు దాటబడునో, అట్లు దాటినవాడెట్లు ప్రవర్తించునో ఏ లక్షణములు, గుర్తులు గలిగియుండునో తెలిసికొనదలంచి వెంటనే ఆ విషయమును గూర్చి భగవానుని ప్రశ్నించివైచెను.

'కైర్లిఙ్గైః' = ఏ లక్షణములచే, ఏ గుర్తులచే గుణాతీతుడు తెలియబడగలడు?' అని అర్జును డడుగుట చాల సమంజసముగానున్నది. ఏలయనిన కొందఱు తాము చాల క్రింది స్థితియం దున్నప్పటికిని, దృశ్యవాసనలు తమకింకను నశింపకున్నప్పటికినీ, తాము సిద్ధపురుషులమనియు, గుణాతీతులమనియు, జీవన్ముక్తులమనియు చెప్పుకొని తిరుగుచు ప్రజలను మోసము చేయవచ్చును. గుణాతీతుని యథార్థమగు లక్షణములు, చిహ్నములు తెలిసికొనినచో, ఇక నట్టిస్థితికి అవకాశములేదు. పైగా అట్టి లక్షణములను ఎఱిగియున్నచో మనుజుడు తానుకూడ ప్రయత్నాతిశయముచే వానిని సాధించుటకు వీలుండును. ఇవియన్నియు ఆలోచించి అర్జునుడు సమయోచితమగు ప్రశ్నగావించెను. ఇదివఱలో గీతప్రారంభమునందు రెండవ అధ్యాయమున 'స్థితప్రజ్ఞస్య కాభాషా'– అను నీప్రకారముగ ఇట్టి ప్రశ్ననే అర్జునుడు కావించి యుండుట ఈ సందర్భములో గమనింపదగియున్నది. ఈ స్థితప్రజ్ఞ లక్షణములుగాని, గుణాతీతుని లక్షణములుగాని, అద్వేష్టకృత్వాది భక్త లక్షణములుగాని, అమానిత్వాది జ్ఞానగుణములుగాని ఒక 'బరా మీటరు' (Barometre) వంటివి. 'బరామీటర్' చే శీతోష్ణస్థితి లెట్లు కొలవబడునో, అట్లే మనుజుని అధ్యాత్మికౌన్నత్యము ఈ లక్షణములచే కొలవబడగలదు. ఈ లక్షణములను బట్టి చూచినచో జనులలో ఆధ్యాత్మికశక్తిగల వారెవరో, వేషధారులెవరో సులభముగ తేలిపోవును. శుష్కవేదాంతమును రూపుమాపుటకు, పరమార్థక్షేత్రమునందు సోమరులచే కల్పింపబడిన కృత్రిమ వాతావరణమును విచ్ఛిన్నమొనర్చుటకు ఇట్టి ప్రశ్నలెంతయో ఆవశ్యకములైయున్నవి.

'కిమాచారః – గుణాతీతుని ఆచరణ, అనుష్టానము ఎట్టిదో అర్జును డెఱుగ దలంచెను. 'కిమాసీత వ్రజేత కిమ్'– అని యిట్టి యాచారణను గూర్చియే యిదివఱలో అర్జునుడు ప్రశ్నించియుండెను. ఆధ్యాత్మిక క్షేత్రమున అనుష్ఠానమునకు గొప్ప ప్రాధాన్యమొసంగబడి యున్నది. 'సాధ్య' వస్తువును గుఱించి, లక్ష్యమును గుఱించి తెలిసికొనుట అవసరమైయున్నను, ఆ లక్ష్యము ఏ సాధనచే బొందబడగలదో దాని నెఱుగుట ఇంకను ఆవశ్యకమైయున్నది. ఏలయనిన, 'సాధన' నవలంబించినచో 'సాధ్యము' దానియంతట నదియే చేకూరును. కనుకనే అర్జునుడు గుణాతీతునియొక్క ప్రవర్తనయెట్టిదో తెలిసికొన దలంచెను. అర్జునుని ఈ ప్రశ్న దానికి భగవాను డొసంగబోవు సమాధానము పాఠకలోకమునకు చాలా ముఖ్యములైయున్నవి. గీతలో సాధన సంబంధమైన ప్రముఖ ఘట్టములలో నిదియు నొకటైయున్నది. కావున ముముక్షువులీ గుణాతీతుని లక్షణములను బాగుగ మననము చేసి, కార్యాన్విత మొనర్చుకొన వలయును.

**22. ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాణ్డవ**
**న ద్వేష్టి సమ్ప్రవృత్తాని న నివృత్తాని కాంక్షతి.**
**23. ఉదాసీనవదాసీనో గుణైర్యో న విచాల్యతే**
**గుణా వర్తన్త ఇత్యేవ యోఽవతిష్ఠతి నేఙ్గతే.**
**24. సమదుఃఖసుఖస్స్వస్థ స్సమలోష్టాశ్మకాఞ్చనః**
**తుల్యప్రియాప్రియో ధీర స్తుల్యనిన్దాత్మసంస్తుతిః**
**25. మానావమానయోః స్తుల్య స్తుల్యో మిత్రారిపక్షయోః**
**సర్వారమ్భపరిత్యాగీ గుణాతీతస్స ఉచ్యతే.**

**వ్యాఖ్య:–** గుణాతీతునియొక్క లక్షణము లిచట పేర్కొనబడినవి. ఈ లక్షణములను బట్టి మనుజుడు త్రిగుణములను దాటినది, లేనిది తెలిసికొనవచ్చును. గుణాతీతుడు తటస్థుడుగనుండుచు తనకేకారణముచేతనైనా, సత్త్వగుణసంబంధమైన ప్రకాశము (సుఖము) గాని, రజోగుణసంబంధమైన కార్యప్రవృత్తిగాని, తమోగుణసంబంధమైన మోహము (నిద్రాతంద్రతలు) గాని సంప్రాప్తించినచో వానియెడల ద్వేషముగాని, అవి తొలగినచో వానిని కోరుటగాని లేకుండును. గుణాతీతునియొక్కు తాటస్థ్యమును, ఔదాసీన్యస్థితిని తెలుపుట కీవిషయము బోధింపబడినదేకాని ఆ యా మోహాది గుణములు అవలంబనీయములని తెలుపుట కాదు. మఱియు, ఇచట మోహమనగా అజ్ఞానమని అర్థము కాదు. ఏలయనిన గుణాతీతునకు అజ్ఞానమెపుడో తొలగిపోయియుండును. భగవానుడు తెలిపిన ఈ గుణాతీతుని లక్షణములందు 'నిశ్చలత్వము', 'సమత్వము' అనునవి ప్రధానముగ గోచరించుచున్నవి–

(1) 'నిశ్చలత్వము'– ఏ చిన్న సంఘటన జరిగినను అజ్ఞాని బెదరిపోవును. తన సమత్వమును గోల్పోవును. కాని గుణాతీతుడు మేరుసమాన గాంభీర్యముగలిగి, పరిస్థితులకు ఏమాత్రము చలింపకనుండును. (న విచాల్యతే, నేఙ్గతే) శ్వాసవాయువు, లేక చిన్న అలలు పర్వతమును కదలింపజాలనట్లును, మేఘములకు పైనున్న సూర్యుని మేఘజనితములగు పిడుగులు, మెఱుపులు వర్షము బాధింపజాలనట్లును, త్రిగుణములను దాటి మనస్సునకు ఆవలనున్న ఆత్మయందు నిలుకడగలిగియున్న యోగిపుంగవుడు ప్రపంచములోని ఏ సంఘటనచేగాని, ఆపత్తుచేగాని చలింపక సదా ఆత్మయందే సుస్థిరుడై యుండును. ఆ వికటపరిస్థితులన్నియు మనస్సునకు జెందినవి. గుణములకు సంబంధించినవి. ఉపాధికి జేరినవి. 'నేను గుణములకంటె వేఱుగనున్నాను. మనస్సునకు అతీతుడైనయున్నాను' అని తలంచి యాతడు మహాధైర్యయుతుడై మెలగును. గుణాతీతునియొక్క గుఱుతు ఇదియే.

(2) సమత్వము– మానావమానములందు, నిందాస్తుతులయందు, సుఖదుఃఖములందు, ఇష్టానిష్టము లందు, శత్రుమిత్రాదులందు, శిలాకాంచనములందు గుణాతీతుడగు మహనీయుడు సమబుద్ధి గలిగియుండును. గుణాతీతుడైన శుకమునీంద్రుడు జనకుని యాస్థానమున కేగినపుడు, ఆతని పరీక్షార్థము జనకునిచే కలుగజేయబడిన సుఖదుఃఖాదులందు ఆతడెంతటి సమత్వమునుజూపెనో (ధ్యేయాకారమందే, స్వవస్తువునందే) నిలుకడ గలిగియుండురు. కావున మిథ్యారూప ప్రపంచమునందలి ఇట్టి ద్వంద్వములు వారినేమియు చేయజాలవు. మఱియు నిందాస్తుతులు, సుఖదుఃఖములు మనుజుని యెట్లు బాధింపజాలవో, అట్లే ఉపాధిని తనకంటె వేఱుచేసికొనిన జ్ఞానిని, గుణాతీతుని ఆయా ద్వంద్వములు బాధింపజాలవు.

'సర్వారమ్భపరిత్యాగీ' – ఈ పదమునకు 'సమస్త కార్యములందును కర్తృత్వమును వదలినివాడ'ని తెలుపుటవలన – అనగా యచ్ఛబ్దప్రయోగము గావింపబడుటవలన ఎవరైనను సరియే ఆ స్థితిని బడయవచ్చుననియు, అట్లు (ప్రయత్నపూర్వకముగ) ఆయా సద్గుణములను బడయువాడే గుణాతీతుడగునుగాని తక్కినవారు కారనియు స్పష్టమగుచున్నది. కావున సర్వులు అట్టి మహోన్నతస్థితికై యత్నించి కృతార్థత బడయవచ్చును.

(తరువాయి వచ్చే సంచికలో)